www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 2 జనవరి 2026
5
తిరుపతి

టీటీడీకి రూ.78 లక్షల విలువైన ఔషధాలు విరాళం

ప్రజాశక్తి - తిరుమల

హైదరాబాద్‌కు చెందిన త్రిశూల్ ఎంటర్ ప్రైజర్స్ సంస్థ అధినేతలు చక్రధర్, శివరంజనిభక్తులు గురువారం టీటీడీకి రూ.78 లక్షల విలువైన ఔషధాలను విరాళంగా అందించారు. ఈ మేరకు దాతల తరపున టీటీడీ బోర్డు సభ్యులు సదాశివరావు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు ఔషధాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.కుమార్ పాల్గొన్నారు.

అప్పుచేసి పిల్లల కడుపు నింపుతున్నాం 'సీతమ్మా'

మా డొక్కలు నిండేదెప్పుడు...?

'అక్షయపాత్ర' వైపు పాలకుల చూపు

- మూడు నెలలుగా అందని బిల్లులు, వేతనాలు
- కడుపు మాడ్చుకుంటున్న ఎండీఎం కార్మికులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించి, వారి ఆకలి తీరుస్తున్న వంట కార్మికులు పస్తులతో సతమతమవుతున్నారు. నెలల తరబడి మధ్యాహ్న భోజనం బిల్లుల బకాయిలు పేరుకుపోతున్నాయి. మరో వైపు వేతనాలు పెండింగ్ పడుతున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు అష్టకష్టాలు పడుతున్నారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా సుమారు 1500 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అన్ని ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాలల్లో లక్ష మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. వారికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకం కింద భోజనం అందిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకానికి జగనన్న గోరుముద్దగా పేరు పెట్టి అమలు పరచగా, కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద మార్పు చేశారు. చంద్రబాబు ప్రభుత్వం పనికితగ్గా వేతనం ఇవ్వకపోగా నెలల తరబడి బిల్లులు, వేతనాలు పెండింగ్ లో ఉంచి మధ్యాహ్న భోజన కార్మికుల డొక్కలు మాడ్చుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. పైగా పథకాన్ని అక్షయ పాత్రకిచ్చి తమ పొట్ట కొట్టేస్తారేమోనని ఆందోళన పడుతున్న పరిస్థితి.

మూడు నెలల బిల్లులు పెండింగ్

మధ్యాహ్న భోజన పథకం అమలుపై ద ష్టి సారించిన కూటమి సర్కారు ఆ పథకం నిర్వహించే ఏజెన్సీ కార్మికుల సంక్షేమాన్ని మాత్రం విస్మరించింది. ఈ విద్యా సంవత్సరంలో సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెల బిల్లులు అందలేదు. డిసెంబరు కూడా గడిచిపోయింది. అయినా ప్రభుత్వం పెండింగ్ బిల్లుల ఊసెత్తటం లేదు. మూడు నెలలుగా రెండు కోట్లకు పైగా బిల్లులు విడుదల కావాల్సి ఉంది. ఈ బిల్లులు విడుదల కాకపోవటంతో కార్మికులు అప్పులు తెచ్చి మరీ ఏజెన్సీలను నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం నుంచి చిక్కీ, గుడ్లు, బియ్యం, తాటి బెల్లం, రాగిపిండి అందిస్తోంది. వంటలకు అవసరమైన వస్తు సామగ్రి గ్యాస్, కూరగాయలు, వంట నూనెను కార్మికులే సమకూర్చుకుని విద్యార్థులకు సకాలంలో భోజనం అందిస్తున్నారు. నెలల తరబడి బిల్లులు పెండింగ్ పడుతున్నా, తమ అవస్థలను ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై మిడ్డే మీల్స్ కార్మికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అంతేకాకుండా బిల్లులు చెల్లించకపోగా, వాటిలోనూ కోతలు విధిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. రూ.10 వేలకు బిల్లు పెడితే రూ.8 వేలు మాత్రమే ప్రభుత్వం మంజూరు చేస్తుండటంతో ఆర్థికంగా నష్టం జరుగుతోందని కొందరు మధ్యాహ్న భోజన పథకం కార్మికులు వాపోతున్నారు.

వేతనాలు కూడా పెండింగే

బిల్లులుతో పాటు వేతనాలు కూడా పెండింగ్లోనే పడుతున్నాయి. మిడ్డే మీల్ కార్మికులకు రూ.3 వేల వేతనం అందుతుంది. జిల్లా వ్యాప్తంగా సుమారు 4 వేల మంది కార్మికులకు ప్రభుత్వం వేతనాలు బకాయి పడింది. నెలలో 27 రోజులు సేవలందిస్తున్న తమకు ఈ వేతనం ఏ మూలకూ సరిపోవడం లేదని కార్మికులు అంటున్నారు. దానిలో కూడా బకాయి పెడితే కుటుంబ పోషణ ఎలా అని ప్రశ్నిస్తున్నారు. తమకు కనీసం రూ. 10 వేలైనా వేతనంగా ఇవ్వాలని కోరుతున్నారు.

అప్పు చేసి పప్పుకూడు

జయమ్మ, మధ్యాహ్న భోజన కార్మికురాలు

పేద విద్యార్థుల కడుపు నింపేందుకు మా కడుపులు మాడ్చుకుంటున్నాం. అప్పులు చేసి పప్పు కూడు పెడుతున్నాం. మా కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కడం లేదు. నెల నెలా అప్పులే మిగులుతున్నాయి. పెండింగ్ బిల్లులు, వేతనాలు మంజూరు చేయాలి.

శెట్టిపల్లి లేఔట్ సంక్రాంతి కానుక

15న సిఎం చేతుల మీదుగా కేటాయింపు
రిజిస్ట్రేషన్ ఫీజు పూర్తిగా మినహాయింపు
మోడల్‌సిటీగా తీర్చిదిద్దుతాం : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

శెట్టిపల్లి లేఔట్ డెవలప్‌మెంట్ పనులు పూర్తయ్యాయని, అర్హులైన వారికి లాటరీ విధానంలో ఈనెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంపిక చేయనున్నారని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ చెప్పారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ హాలులో తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య, తుడా, సంబంధిత అధికారులతో శెట్టిపల్లి గ్రామ కమిటీలు, వ్యవసాయదారులతో సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ శెట్టిపల్లి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో శెట్టిపల్లి లేఔట్ డెవలప్‌మెంట్ పనులకు సర్వం సిద్ధం చేశామని, అర్హులైన వ్యవసాయదారులకు, ప్లాటుదారులకు రెండు సెంట్లు తక్కువ లేకుండా ప్లాట్లు కేటాయిస్తామన్నారు. లాటరీ పద్ధతిలో 15న ముఖ్యమంత్రి లబ్ధిదారులను ఎంపిక చేస్తారన్నారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా ఉచితంగా ఉంటుందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు అందించే రిజిస్ట్రేషన్ పత్రాలు పక్కాగా హద్దులతో సహా ముద్రించి ఇచ్చే విధంగా తుడా, రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకుందన్నారు. అనంతరం ఒక రోజున పండుగ వాతవరణంలో పట్టాలను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మోడల్ టౌన్ షిప్ కు సంబంధించి తుడా ద్వారా 65 ఎకరాలు కేటాయించామన్నారు. అందులో భాగంగా శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణంతో పాటు వాణిజ్య భవనాలు, అంతర్గత రోడ్లు, డ్రైనేజ్, తాగు నీరు, విద్యుత్, దేవాలయం, పార్కులు, శ్మశానవాటిక వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు తిరుపతి రెవెన్యు అధికారి రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, సూర్యనారాయణమ్మ, వాసుదేవనాయుడు ఎస్ఈ కృష్ణారెడ్డి, తిరుపతి అర్బన్ తహశీల్దార్ సురేష్, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, తుడా సర్వేయర్ దేవానంద్, గ్రామ సర్వేయర్లు, ఏ ఈ సి ఓ ఎంసంస్థ ప్రతినిధులు, డి టి రామచంద్ర వి ఆర్ ఓ ప్రసాద్, సర్వేయర్ రమేష్ పాల్గొన్నారు.

కలెక్టర్ వెంకటేశ్వర్‌కు మౌర్య శుభాకాంక్షలు

నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టాం.. న్యూ ఇయర్ గ్రీటింగ్‌లు చెప్పుకుంటూ, దేవాలయాల్లో పూజలు చేసుకుంటూ ప్రజలు నూతన ఉత్సాహంతో గురువారం 'న్యూ ఇయర్' రోజు గడిపారు.

– కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జేసీ ఎన్.మౌర్యలకు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. తుడా పరిధిలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిపై క్లుప్తంగా చర్చించారు. తుడా పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన, సుందరీకరణ పనులను వేగవంతం చేస్తామన్నారు.

– మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్యకు డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి ఖాన్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ మౌర్యకు, మేయర్ డాక్టర్ శిరీషను కలిసి మున్సిపల్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ కరీముల్లా శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ అధికారి సేతుమాధవ్ పాల్గొన్నారు.

– తిరుపతి కోఆపరేటివ్ బ్యాంక్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బ్యాంక్ ఛైర్మన్ కేతం జయచంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఎండి శివకుమార్‌రెడ్డి, టౌన్‌బ్యాంక్ పాలకమండలి వైస్‌ఛైర్మన్ వాసుదేవ్‌యాదవ్ పాల్గొన్నారు.

– ఎస్‌టియు డైరీ, క్యాలెండర్‌ను డిఇఒ కార్యాలయంలో విద్యాశాఖాధికారి కెవిఎస్ కుమార్ ఆవిష్కరించారు. ఎపిసి గౌరీశంకర్, ఐటిసెల్ అధికారి కందిపాటి ధనంజయులునాయుడు, ఎస్‌టియూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్‌యాదవ్, మునికృష్ణ నాయుడు పాల్గొన్నారు.

– తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డిఇఒ కెవిఎన్ కుమార్‌కు రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ తిరుపతి జిల్లా నేతలు దుశ్శాలువా కప్పి పండ్లు, పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్ఎల్‌టిఎ నేతలు జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.తులసీరామ్ పాల్గొన్నారు.

– రేణిగుంట టిడిపి కార్యాలయంలో బాణసంచా పేల్చి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేశారు. టౌన్ అధ్యక్షులు మహబూబ్‌బాష, క్లస్టర్ ఇన్‌ఛార్జి డి.పుష్పనాథన్‌లను పార్టీ నేతలు కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కన్నారెడ్డి, సిటి సుబ్రమణ్యం, కొరియర్ రవి, గజేంద్ర తదితరులు ఉన్నారు.

కోఆపరేటివ్ టౌన్‌బ్యాంక్ ఆధ్వర్యంలో



ఎస్‌టియు ఉపాధ్యాయ సంఘం

టాస్క్ ఫోర్స్‌లో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలను టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్, ఏఎస్పీ కులశేఖర్, డీఎస్పీలు శ్రీనివాసరెడ్డి, ఎండి షరీఫ్, ఏసిఎఫ్ శ్రీనివాస్ నేతత్వంలో ఘనంగా నిర్వహించారు. ఎస్పీ శ్రీనివాస్ కేక్ కట్ చేసి కొత్త ఏడాదిలో ఎర్రచందనం పరిరక్షణలో మరింత చురుగ్గా విధులు నిర్వర్తించి పూర్తిస్థాయిలో నిరోధనకు అడ్డుకట్ట వేయాలని, స్మగ్లర్లను అడవిలోనికి రానివ్వకుండా చేసే ప్రయత్నాలు విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. అనంతరం టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బరాయుడును మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా పవిత్రా రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్రా రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగాయి. పలువురు వైసిపి అభిమానులు కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. వైసీపీ సీనియర్ నేత, ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి పవిత్రా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్ దాతలను సత్కరించిన స్విమ్స్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ విభాగంలో అత్యధిక సంఖ్యలో పునరావత సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్ (ఎస్డిపి) దాతలను స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్ గురువారం సత్కరించారు. స్థానిక స్విమ్స్ సంచాలకుల కార్యాలయంలో డైరెక్టర్ డాక్టర్ ఆర్వి కుమార్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్లేట్‌లెట్ దానం ద్వారా ప్రాణాలను కాపాడటంలో దాతలు చూపిన అద్భుతమైన నిబద్ధతకు వారిని అభినందించారు. ప్రాణాలను రక్షించే దానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దాతలు టి.ధనంజయ, కృష్ణవర్ధన్‌బాబు, రాజేష్‌బాబు, పూజారి రవి, ప్రదీప్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లడ్‌బ్యాంక్ విభాగాధిపతి డాక్టర్ కెవి శ్రీధర్‌బాబు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు బ్యాగులు పంపిణీ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్



ఎ పి పి టి డి (ఆర్.టి.సి) మంగళం డిపో గురువారం ఎంప్లాయిస్ యూనియన్ మంగళం డిపో గౌరవ అధ్యక్షులు, వాకర్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీ శ్రీనివాస అర్కాట్ కష్ణ ప్రసాద్ ఉద్యోగులకు ట్రావలింగ్ బ్యాగ్, డైరీ, స్వీట్, కేలండర్ అష్టర్ నారాయణాద్రి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచితంగా పంపిణి చేశారు. మంగళం డిపో ఉద్యోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని అన్నారు. ఉద్యోగుల పిల్లల చదువుల విషయంలోనూ, ఆస్పత్రి అవసరాల విషయంలోనూ తనను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇ.రమేష్‌కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆలమడుగు మురగమ్మ, జోనల్ కమిటి సభ్యులు ఎ.మనోజ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిఆర్ చంద్ర, వి.మస్తాన్ పాల్గొన్నారు.

కుంగిపోతే..మాకేంటి..?

తిరుచానూరు-పాడిపేట వంతెనకు మోక్షమేది?
ఏళ్లు గడుస్తున్నా హామీకే పరిమితం
తాత్కాలిక మార్గమే నాలుగేళ్లుగా దిక్కు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుచానూరు–పాడిపేట వంతెన నాలుగేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు తిరుచానూరు భూభాగం వైపుగా కుంగిపోయింది.. దశాబ్దాలుగా గ్రామాలకు అనుసంధానంగా ఉన్న ఈ బ్రిడ్జి హఠాత్తుగా కూలిపోవడంతో తాత్కాలిక మార్గాన్ని ఏర్పాటు చేశారు. నాలుగేళ్లుగా ఈ మార్గమే దిక్కు. వంతెన పున్ణ నిర్మిస్తామని పాలకులు చెప్పిన హామీలు ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడు లేడు. దీంతో ఈ తాత్కాలిక మార్గమే 'తిరుచానూరు – పాడిపేట' రహదారిగా మారింది. కుంగిన వంతెన శిథిలమైపోతుంది.

అక్రమ ఇసుక తవ్వకాలే కారణమా...?

స్వర్ణముఖి నది నుండి పరివాహక ప్రాంతాలలో యథేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకాసురులు చేపట్టే తవ్వకాల మూలంగా దశాబ్దాల కాలంగా గ్రామాలకు గ్రామాలకు అనుసంధానంగా నిలిచిన వంతెనలు భారీ వర్షాలకు దెబ్బతింటున్నాయి అన్న విమర్శలు లేకపోలేదు. అధికారులు అక్రమ ఇసుక తవ్వకాలపై ఎప్పటికప్పుడు విధి నిర్వహణలో భాగంగా తగిన తనిఖీలు నిర్వహించి అపరాధ రుసుములు విధిస్తున్నా ఇసుక అక్రమ రవాణా అనేది సాగిపోతూనే ఉంది. జాతీయ పర్యావరణ మంత్రిత్వ శాఖ తిరుపతి జిల్లా పరిధిలోని స్వర్ణముఖి, అరణియార్ నదులలో జూన్ మాసం నుండి అక్టోబర్ మాసం వరకు ఇసుక తవ్వకాలు జరపకూడదని ఆదేశాలు జారీ చేసింది. అవేవీ ఇక్కడ అమలు అయినట్టుగా కనిపించడం లేదు. యథేచ్ఛగా అధికారం మనదే కదా అని భావించే వారు ఇసుకను తెల్ల బంగారంగా భావించి ట్రిప్పులకు ట్రిప్పులు టిప్పర్లతో ఇసుకను తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు రాజకీయ ఒత్తిడికి తలొగ్గి పర్యావరణానికి ముప్పు కలుగుతుంది అని తెలిసినా, నదీ పరివాహక ప్రాంతాలలో ప్రజలకు సేవలు అందిస్తున్న వంతెనలు కూలిపోతాయని తెలిసినా మౌనంగా ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయనే చెప్పాలి.

తాత్కాలిక మార్గమే దిక్కు

నాలుగేళ్ల క్రితం భారీ వర్షాలకు స్వర్ణముఖి నదిపై తిరుచానూరు–పాడిపేట వద్ద కుంగిపోయిన వంతెన పక్కనే తాత్కాలిక మార్గాన్ని సర్పంచి కీరకట్టు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నేటికీ ఈ తాత్కాలిక మార్గమే గ్రామాల నుండి తిరుచానూరుకు, తిరుపతికి వచ్చే ప్రజలకు దిక్కు అయిన పరిస్థితి నెలకొంది. తాత్కాలిక మార్గానికే పరిమితమైన తిరుచానూరు–పాడిపేట మార్గంలో వంతెన పునర్నిర్మాణాన్ని పటిష్టంగా చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

హామీలకే పరిమితం.....

తిరుచానూరు–పాడిపేట వద్ద భారీ వర్షాలకు కుంగిపోయిన వంతెనను పునర్ నిర్మిస్తామని చెప్పిన పాలకులు హామీలకే పరిమితమయ్యారని స్థానిక ప్రజలు తీవ్రస్థాయిలో స్పందిస్తున్న పరిస్థితి కనబడుతోంది. నాలుగేళ్లయిన ఎవరూ పట్టించుకోకపోవడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మార్గాన్ని ఉపయోగిస్తూ అటుగా వివిధ అవసరాల నిమిత్తం వచ్చిపోయే ప్రజలు కాలం గడుపుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి తిరుచానూరు–పాడిపేట వంతెనను పునర్ నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుకుంటున్నారు. పాలకులు ఎలా స్పందిస్తారో వేసి చూడాల్సిందే.

నాలుగేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు కంగిపోయిన తిరుచానూరు-పాడిపేట వంతెన

మండలాల తగ్గింపు బాధాకరం : కాంగ్రెస్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే గూడూరులో జిల్లా కేంద్రం చేస్తామని, ఎంతోకాలంగా ఉన్న రెవెన్యూ డివిజన్ కేంద్రం నేడు మూడు మండలాలకే పరిమితమవడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ గూడూరు ఇన్చార్జ్ డాక్టర్ రామకృష్ణారావు వెల్లడించారు. గూడూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారావు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే గూడూరు రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటు అయిందని, 19 మండలాలతో కొనసాగిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఇటీవల గూడూరు నియోజకవర్గంలోని రెండు మండలాలను తిరుపతిలో, మూడు మండలాలను నెల్లూరు జిల్లాల్లో కలిపిందని, గూడూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ఇప్పుడు మూడు మండలాలు మాత్రమే ఉన్నాయన్నారు. పెద్ద రెవెన్యూ డివిజన్ను మూడు మండలాలకు పరిమితం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. గూడూరును జిల్లా కేంద్రం చేయడానికి అన్ని వనరులు ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గూడూరును జిల్లా కేంద్రం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పంట శ్రీనివాసులు రెడ్డి, పూల చంద్రశేఖర్, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

చెంగమ్మ మృతికి సర్పంచ్ నివాళి

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయమందిస్తున్న సర్పంచ్ మణిరాజు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట మండలం, శ్రీబొమ్మరాజపురం గ్రామ పంచాయతీ, అంబేద్కర్ కాలనీకి చెందిన చెంగమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం అందుకున్న సర్పంచ్ ఆర్.మణి రాజు వారి ఇంటికి వెళ్లి మట్టి ఖర్చులకు 5000 రూపాయలు ఇచ్చి నివాళి అర్పించారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, 11వ వార్డు కౌన్సిలర్ భాస్కర్, (హైదరాబాద్)మణి, వంశీ శేఖర్, గణేష్, కృష్ణయ్య, కోటేశ్వరయ్య, కుమార్, జయ రామయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు

తహశీల్దార్ కటారి జేజే రావు

ప్రజాశక్తి -కోట : అర్హులైన వారికి క్రొత్త పాస్ బుక్లు మంజూరు చేసినట్లు కోట తహశీల్దార్ కటారి జేజే రావు తెలిపారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో నాలుగు గ్రామాలు రీ సర్వే జరపడం జరిగినదని తెలిపారు. నెల్లూరుపల్లి, కొత్తపాలెం గ్రామాలకు చెందిన 173 మంది పాసుబుక్కులు మంజూరు సిద్ధంగా ఉన్నాయన్నారు. అదేవిధంగా లక్ష్మక్క కండ్రిగకు చెందిన 109 మందికి పాస్ బుక్కులు మంజూరు కావడం జరిగిందన్నారు. పాసుబుక్కులను 2,3 తేదీల్లో నెల్లూరుపల్లి, కొత్తపాలెంలో పంపిణీ చేస్తామని, లక్ష్మక్క కండ్రికలో 5,6 తేదీల్లో పంపిణీ చేస్తామన్నారు. రైతులు రెవెన్యూ అధికారులకు అందుబాటులో ఉండి పాస్ పుస్తకాలను రెవెన్యూ కార్యాలయానికి అందజేసి నూతన పాస్ బుక్లను తీసుకోవాలన్నారు.

స్ప్రింగ్ ఫెస్ట్ లో ఎమరాల్డ్స్ విజయ కేతనం

కావ్యను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్లు విశ్వనాథ్, గిరిధర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నంద్యాల శ్రీ రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి స్ప్రింగ్ ఫెస్ట్ 2025లో తిరుపతి ఎమరాల్డ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చూపి విజయకేతనం ఎగురవేశారని కళాశాల డైరెక్టర్లు విశ్వనాథ్, గిరిధర్ తెలిపారు. ఈ పోటీలకు సంబంధించి ద్వితీయ సంవత్సరం బిబిఏ కోర్సును అభ్యసిస్తున్న కావ్య ప్రతిష్టాత్మకమైన యంగ్ మేనేజర్ అవార్డును సొంతం చేసుకున్నారన్నారు. అలాగే జస్వంత్, పవన్, శ్రీవంత్ బిజినెస్ క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా విజేతలందరినీ ప్రత్యేకంగా అభినందిస్తున్నా మన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల ఉపసంచాలకులు మునిరత్నం, జానకిరామ్, శ్రీనివాసులు, నాదముని, అధ్యాపకులు జాషువా, భాను కిరణ్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనాథ శరణాలయాన్ని సందర్శించిన ఎస్పీ

విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేస్తున్న తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు కుటుంబ సభ్యులతో కలిసి జీవకోనలో రైజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ శరణాలయాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థలో నివసిస్తున్న విద్యార్థులతో కలిసి వారి చేత కేక్ కట్ చేయించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విద్యార్థులకు టవల్స్, నోట్బుక్స్ సబ్బులు, స్టేషనరీ సామాగ్రిని అందజేశారు. జిల్లా ఎస్పీ స్వయంగా కుటుంబ సభ్యులతో సహ విచ్చేయడంతో నిర్వాహకులు, విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పుట్టుకతో ఎవరూ అనాథలు కారని, నిజంగా అనాథలు ఎవరైనా ఉంటే, తమ బాధ్యతలను వదిలేసిన వారే అని పేర్కొన్నారు. సమాజం పిల్లల భవిష్యత్తు పట్ల మరింత బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అలిపిరి సిఐ రామ్ కిషోర్ ఎస్ఐలు, సిబ్బంది శరణాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆంగ్ల నూతన సంవత్సరాది వేడుకలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా గురువారం న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి

కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి, పవిత్ర రెడ్డి

పలువురు న్యూ ఇయర్ విషెస్ తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే ఎస్సివి నాయుడుకు, మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరికి పలువురు న్యూ ఇయర్ విషెస్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తెయ్య నాయుడుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

రాంప్రసాద్ రెడ్డికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :చిత్తూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని టీడీపీ జిల్లా అధ్యక్షులు



ఇంచార్జ్ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

చెక్కుడుకుప్పం షణ్ముగం రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షణ్ముగ రెడ్డితో పాటు టిడిపి యువ నాయకులు ఎలుమలై రెడ్డి, మణి రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భానుకు టీడీపీ నాయకుల శుభాకాంక్షలు

ఆంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ను పుత్తూరు పట్టణ టీడీపీ నేతలు గురువారం ఆయన స్వగృహంలో

ఎమ్మెల్యే గాలి బాను ప్రకాష్కు కేక్ తినిపిస్తున్న టీడీపీ నాయకులు

కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలో పుత్తూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ఎన్ ధనపాల్, నాయకులు బాబు నాయుడు, మాధవ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పాశింకు నాయకుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు,

ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ను సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

కార్యకర్తలు, వ్యాపారస్తులు, అధికారులు ఎమ్మెల్యే సునీల్ కుమార్ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గూడూరు డివిజన్ను నెల్లూరు జిల్లాలో కలపాలనే ప్రజల ఆకాంక్షను గమనించిన ప్రభుత్వం మూడు మండలాలను నెల్లూరు జిల్లాలో కలుపుతూ నోటిఫికేషన్ విడుదల చేసిందని, దీనిపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వాకాడు, చిట్టమూరు మండలాలను తిరుపతి జిల్లాలో కలిపారని దీనిపై ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని గతంలో గూడూరును తిరుపతి జిల్లాలో కలిపినప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.

నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కురుగొండ్ల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గురువారం నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణను గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

2025 సంవత్సరంలో నియోజకవర్గంలో గణనీయమైన అభివృద్ధి సాధించామని పేర్కొన్న ఆయన, 2026లో రెట్టింపు ఉత్సాహంతో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని, రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబుకు ఏడాదిన్నర సమయం పట్టిందన్నారు. వైసీపీ పాలనలో దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించి, అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ను ముందుకు తీసుకెళ్లడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అవాంతరాలను అధిగమించి రాష్ట్రాన్ని డబుల్ డిజిట్ వృద్ధి దిశగా తీసుకెళ్లారని పేర్కొన్నారు. గూగుల్ వంటి అంతర్జాతీయ స్థాయి సంస్థల భారీ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు గురువారం ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

కలెక్టర్, ఎస్పీలకు ఎమ్మెల్యే నాని శుభాకాంక్షలు

ప్రజాశక్తి - రామచంద్రాపురం: ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పి సుబ్బరాయుడులను

కలెక్టర్ వెంకటేశ్వర్కు, ఎస్పీ సుబ్బరాయుడుకు శుభాకాంక్షలు తెలపుతున్న ఎమ్మెల్యే నాని

గురువారం వారి కార్యాలయాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాని వెంట ఈశ్వర్ రెడ్డి, మునిశేఖర్ రాయల్, మల్లగుంట సింగల్ విండో చైర్మన్ మధు వైకుంఠం శ్రీధర్ నాయుడు, భాను, గణపతి నాయుడు, అలిమినేని మధు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ నెలవలకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - నాయుడుపేట: మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యంకు సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పలువురు నాయకులు

నెలవల సుబ్రహ్మణ్యంను సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా గురువారం నాయుడుపేటలోని ఆయన గృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పట్టణ టిడిపి నేత, ఎస్జె జువెలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్, టిడిపి నాయకులు గోనుపల్లి గురుమూర్తి, బల్లి కుమార్, హెల్త్ అసిస్టెంట్ భారతాల సాయిరాం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

యంవిఐలకు సిఐటియు నాయకుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : నెల్లూరు జిల్లా, గూడూరు, ఆర్.టి.ఓ కార్యాలయంలో గురువారం మోటారు వెహికల్ ఎన్స్పెక్టర్లు జాకీర్, కె.ప్రభాకర్, బి.శాంతి లకు

మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న సిఐటియు ఆటో యూనియన్ నాయకులు

సిఐటియు నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సిఐటియు ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి బి.వి.రమణయ్య, యూనియన్ నాయకులు ఎస్.శేఖరయ్య, సయ్యద్ మీరాషా, కె.ఉదయ్ కిరణ్లున్నారు.

కిలివేటి ఇంట నూతన సంవత్సర సంబరాలు

ప్రజాశక్తి - నాయుడుపేట: సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వైసీపీ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య ఇంట్లో గురువారం నూతన సంవత్సర సంబరాలు



మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను సత్కరిస్తున్న వైసీపీ నాయకులు

ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని వైయస్సార్సీపి నాయకులు నాయుడుపేట పట్టణంలోని ఆయన ఇంటికి వెళ్లి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, వైసిపి నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, వైయస్సార్సీపి నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, నియోజకవర్గ వైసీపీ మహిళా అధ్యక్షురాలు ఈద రత్నశ్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, ఎంపీపీ కొరగొండ ధనలక్ష్మి, కౌన్సిలర్లు ధారా రవిబాబు, పాలేటి నాగార్జున, చదలవాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేదురుమల్లికి కోడూరు దంపతుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : వాకాడు మండలంలోని రామ్ కుమార్ రెడ్డి నివాసంలో నూతన సంవత్సరాది సందర్భంగా, వైసీపీ వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జి నేదురు

నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని సత్కరిస్తున్న కోడూరు మీరా రెడ్డి, కల్పలత

మల్లి రామ్ కుమార్ రెడ్డిని కోడూరు మీరా రెడ్డి, కోడూరు కల్పలత దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు నేదురుమల్లిని పార్టీని బలోపేతం చేయాలని కోరారు. వీరి వెంట వైసీపీ సీనియర్ నాయకులు మనుబోలు సతీష్ రెడ్డి, సర్వే పల్లి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన నేదురుమల్లి

ప్రజాశక్తి - వాకాడు: నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని వైసీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి కోట, వాకాడు,

నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని సన్మానిస్తున్న వాకాడు మండల వైసీపీ నాయకులు

చిట్టమూరు మండలాల వైసీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకాడు మండలవైసీపీ ఇంచార్జ్ ఏనుగు సుధాకర్ నాయుడు, ఉప సర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చావా వాసుదేవరావుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - చిల్లకూరు :చిల్లకూరు మండలంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త చావా వాసుదేవరావుకు ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా గురువారం గూడూరు

పారిశ్రామికవేత్త చావా వాసుదేవరావును సన్మానిస్తున్న బాలకృష్ణ నాయుడు

మూలస్థానేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ బాలకృష్ణ నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమేడు వేణు రెడ్డి, సునీల్ రెడ్డి, మధు, శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు అన్నదానం

ప్రజాశక్తి -దొరవారిసత్రం : నూతన సంవత్సర వేడుకను పురస్కరించుకొని దొరవారిసత్రం మండల పరిధి, కృష్ణాపురం మహేర్ మానసిక వికలాంగుల కేంద్రంలో

అన్నదానం చేస్తున్న ట్రినిటీ ఆసుపత్రి అధినేత ఆదవరం సందీప్, ఆసుపత్రి సిబ్బంది

గురువారం ట్రినిటీ ఆసుపత్రి అధినేత డాక్టర్ ఆదవరం సందీప్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తండ్రి నేర్పించిన సామాజిక సేవా బాటలో ఆయన కుటుంబ సభ్యులందరూ నడుస్తూ సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పలువురు డాక్టర్ ఆదవరం సందీప్ను ప్రశంసించారు. అనంతరం డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో చిన్నారులకు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కూటమి నాయకులు

ప్రజాశక్తి - వాకాడు: వాకాడు మండల టిడిపి అధ్యక్షులు, ఏఎంసి ఉపాధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డిని కొండూరు గ్రామంలో ఏఎంసి ఉద్యోగులు, ఔట్సోర్సింగ్

దువ్వూరు మధుసూదన్ రెడ్డిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ఉద్యోగులు గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జమీన్ కొత్తపాలెం గ్రామంలోని మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ యువ నాయకుడు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డిని మత్స్యకార నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మధు రెడ్డి, పురుషోత్తం రెడ్డిలు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

న్యూ ఇయర్ శుభాకాంక్షల ఫ్లెక్సీ చించివేత.. కూటమి నాయకుల ఆందోళన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రాజు కుప్పం,

వెంకట్ పెరిమాల్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కూటమి నాయకులు ఏర్పాటు చేసిన శుభాకాంక్షల ఫ్లెక్సీని, బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చించివేయడం కలకలం రేపింది. దీంతో నేతలు అయోమయంలో పడ్డారు. ప్రజల మధ్య అపార్థాలు సృష్టించే ప్రయత్నంగా ఈ ఘటనను వారు ఖండించారు. సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కల్యాణ వెంకన్న సన్నిధిలో ఎంపీ గురుమూర్తి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంటలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి వారిని తిరుపతి ఎంపీ గురుమూర్తి దర్శించారు. కొత్త సంవత్సరం రోజును పురస్కరిం చుకుని గురువారం స్వామిని దర్శించి తనకు ఎంతో ఇష్టమైన నాయకుడు చెవిరెడ్డి అక్రమ కేసుల్లో నుంచి త్వరగా బయటకు వచ్చేలా చూడాలని ప్రార్థించారు. ఎంపీ గురుమూర్తికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సాదర స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. స్వామి దర్శనం చేసుకున్న తరువాత ఆయన వైకుంఠ ద్వార ప్రవేశం చేశారు. తిరుమల తరహాలో పుష్పాలంకరణ చేయడం పట్ల చెవిరెడ్డి మోహిత్రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్రెడ్డిలను అభినందించారు. ఆ తరువాత చెవిరెడ్డి నివాసానికి చేరుకుని చెవిరెడ్డి సతీమణి లక్ష్మీతో మాట్లాడి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

తిరుమలలో నూతన ఏడాది ప్రముఖుల సందడి

ప్రజాశక్తి - తిరుమల: తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకున్న ఆయనకు టీటీడీ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వైకుంఠ ద్వారం ద్వారా శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం పలకగా, అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క, రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని, ఆర్థికంగా బలంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు

తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రగతిపథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని ఆయన ఈ సందర్భంగా కోరుకున్నారు. అలాగే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ కుమార్, జమ్మూ, కాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హాలు శ్రీవారిని దర్శించుకున్న తర్వాత మీడియా ముందుకు వచ్చి, దేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పెద్దమ్మ శ్యామలా దేవి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులను కలిసి.. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కోటలో నూతన సంవత్సర సంబరాలు

ప్రజాశక్తి -కోట : కోట మండలంలో నూతన సంవత్సర శుభ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, నాయకుల గృహాలలో ఘనంగా నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ కార్యాలయంలో తాహశీల్దార్ కటారి జయ జయ రావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై పవన్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్, విద్యాశాఖ కార్యాలయంలో ఎం ఈ ఓ 1 శిరీష,ఎం ఈ ఓ 2 దారా మస్తానయ్య, సిబ్బంది కేక్ కట్ చేసి పూల మాలలు వేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా తిన్నెలపూడి గ్రామపంచాయతీలోని టిడిపి మహిళా నాయకురాలు గండవరం సుష్మా రెడ్డిని స్థానిక నాయకులు, కార్యకర్తలు, తిన్నెలపూడి అభిమానులు శాలువా కప్పి బొకే అందజేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

IN THE COURT OF X DDITIONAL DISTRICT JUDGE:: TIRUPATI
No. 274 OF 2025 O.S.NO.19 OF 2019
Between:
Erica Mahesh ...Petitioner/Plaintiff
And:
Eriki Balasubramanyam Reddy (DIED) and others ...Respondents
Substituted notice to the proposed party/ Respondent No.7
To
Proposed party/R7
V.Sushmitha, W/o V: Purandhar Reddy, residing at No.1, Ground floor, New Type 4 Quarters, Rastriya Sanskrit Vidhayapeetam Campus, Tirupati town, Tirupati District
Sir/Madam,
Please take notice that the petitioner/ plaintiff filed the above petition for impleading the proposed party in the suit, as Defendant No.7 and the same is posted to 30.01.2026 for your appearance. So, you are hereby called upon to appear before the Honourable Court on 30.01.2026 at 10.30 a.m., failing which the matter will be decided exparte.
/ by order of court /
Sd/-M Dorairaj
A. Madhavi
Advocates for Petitioner/Plaintiff